ఎన్నికల విధులకు సమాయత్తం కావాలి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: ఎన్నికల విధులకు అధికారులు సమాయత్తం కావాలని ఎస్‌పి పి జాషువా సూచించారు. జిల్లా ఎస్‌పిగా పి జాషువా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులతో పోలీస్ గెస్ట్ హౌస్ కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం పరిచయ సమావేశం నిర్వహించారు. జిల్లా లోని సబ్ డివిజన్ వారిగా అధికారులు ఎస్పీని పరిచయం చేసుకున్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ అరిపుల్లా మాట్లాడుతూ పట్టుదల కల అధికారి మన జిల్లాకు రావడం మన అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పలమనేరు సబ్-డివిజన్‌కు డిఎస్పీ గా పని చేసి మళ్లీ 12 సంవత్సరాల తరువాత ఇదే చిత్తూరు జిల్లాకు ఎస్పీ గా రావడం చాలా సంతోషంగా వుందన్నారు. ఖాకీ యూనిఫాం ధరించిన మనమందరం ఒకే కుటుంబం అని కుల, మత విబేధాలు లేకుండా మనమందరిని ఒకటి చేస్తుందని, అదే విధంగా ప్రజలు వారికి కష్టమని పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు వారిని మన కుటుంబ సభ్యుల వలే భావించి వారికి న్యాయం జరిగేల కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా మనం ఉద్యోగ ధర్మం నిర్వర్తిస్తూ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లా వ్యవహరించాలన్నారు. వచ్చే ఎన్నికలపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని, అందుకు ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రణాళిక బద్ధంగా పని చేసి ఎన్నికలు సజావుగా సాగేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో రూట్ మొబైల్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మన జిల్లా రెండు రాష్ట్రాలకు బోర్డర్ కావడంతో అక్రమ మద్యం, డబ్బు రవాణ ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున బోర్డర్ చెక్ పోస్టులు మరింత బలోపేతం చేయాలన్నారు. అక్రమ రవాణ చేస్తున్న వారినే కాకుండా వారిపై ఉన్నవారిని(కింగ్ పిన్స్) గుర్తించి వారిని అరెస్ట్ చేసినప్పుడే అక్రమ రవాణకు అడ్డుకట్ట వేయగలమన్నారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ చాలా సున్నితంగా ఉంటుంది. అందరం ఎల్లప్పుడూ అప్రమత్తతతో ఉంటూ ఏదైనా సంఘటన జరిగినపుడు సరైన సమయంలో సంఘటనా స్థలానికి చేరుకునే విధంగా ఉండాలన్నారు. నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని రాత్రి సమయాలలో కూడా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు. ఉద్యోగంలో ఎవరైనా అలసత్వం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫలితాల సాధనకు కృషి ఉత్తమ మార్గం అని క్రమశిక్షణ, సమయపాలన, స్థిరత్వం యూనిఫాం వేసుకున్న పోలీసులకు అందం అని ఈ సందర్భంగా ఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్

- ఎస్‌పి పి జాషువా

ఎస్పీ అడ్మిన్ ఆరిపుల్లా, అడిషనల్ ఎస్పీ సెబ్ ఎవి సుబ్బరాజు, సబ్-డివిజన్ డిఎస్పీ లు, జిల్లా లోని డిఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎపైలు పాల్గొన్నారు.

ఏనుగుల బీభత్సం

- పంట పొలాలు.. గ్రామాలపై దాడి
- మామిడి తోటలు, ఇళ్లు ధ్వంసం
- భయాందోళనలో ప్రజలు
- కనిపించని అటవీశాఖ సిబ్బంది

ప్రజాశక్తి-సోమల

సోమల మండలం పేటూరు పంచాయతీ ఇర్లపల్లి గ్రామం పై ఏడు ఏనుగుల గుంపు దాడి చేసి ముగ్గురి ఇళ్లను, మూడు పూరి గుడిసెలను ధ్వంసం చేసింది. సమీపంలోని రైతుల పంట పొలాలలోని మామిడి చెట్ల కొమ్మలు విరిచి వేసి బీభత్సం సృష్టించాయి.

గ్రామస్తులు, రైతుల కథనం మేరకు...పేటూరు పంచాయతీ ఇర్లపల్లి గ్రామం పై శనివారం అర్ధరాత్రి ఏడు ఏనుగులు దాడి చేసి రాజమ్మ, ఎర్రబ్బ, సరకింటి ఊసన్న రైతులకు చెందిన పొలాల వద్ద నిర్మించుకున్న రేకుల షెడ్డును ధ్వంసం చేశాయి. ఆ సమయంలో వారు సమీపంలోని పూరి గుడిసెల్లో నిద్రిస్తూ ఉండగా ఏనుగుల బీభత్సం, ఘీంకార శబ్దాలతో మెలకువ వచ్చి గుడిసెల పైకి కూడా వస్తాయని చీకట్లోనే అక్కడి నుంచి పారిపోయారు. తరువాత పూరి గుడిసెలను కూడా ధ్వంసం చేసి గుడిసె లోపల ఉన్న దుస్తులు, వంట సామగ్రి, నిత్యావసర సరుకులను పూర్తిగా ధ్వంసం చేసి తొక్కి వేశాయి. రైతులు మేపుకుంటున్న మేకల దొడ్డిని ముళ్ల కంచెను పీకి వేసి చెల్లాచెదురు చేశాయి. ఏనుగుల బీభత్సానికి మేకలు కూడా అడవిలోకి పారి పోయాయని గ్రామస్తులు తెలిపారు. కనికల చెరువు ప్రాంతం నుండి వచ్చిన ఏడు ఏనుగుల మంద చిట్టి, సుబ్రహ్మణ్యం, ప్రసాద్ అనే రైతులకు చెందిన పంట పొలాల్లో స్వైర విహారం చేసి మామిడి మొక్కలను కొన్ని పెరికివేసి మరికొన్ని మొక్కల కొమ్మలను విరిచివేశాయని రైతులు తెలిపారు. ఇంత జరిగినా అటవీ శాఖ వారు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించ లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల బెడద నుండి శాశ్వత పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని ఈ ప్రాంత రైతులు, ప్రజలు, గ్రామస్తులు నిరీక్షిస్తున్నారు.

పిచ్చి కుక్క వీరంగం

- 50 మందిపై దాడి
- భయంతో పరుగులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: వీధి కుక్కలు బాగా పెరిగి వీరవిహారం చేస్తున్నాయి. వృద్ధులు, చిన్న పిల్లలు వీధుల్లోకి రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. చిత్తూరు నగరంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ఫిర్యాదులు అందు తున్నా నగర పాలక సంస్థలో కదలిక లేదు. అడపా దడపా వీధి కుక్కలను అదుపు చేస్తున్నామని ఒకటి రెండు వార్డు ల్లో వీధి కుక్కలను పట్టుకొని తిరిగి వది లేస్తుండటంతో వీటి సంతతి బాగా పెరిగి పోతోంది. ఉదయాన్నే వ్యాయామం చేసేందుకు బయటకు రావాలన్నా పొద్దు పోయాక ఇంటి నుండి వీధుల్లోకి వచ్చేందుకు వృద్ధులు, చిన్నపిల్లలు భయాందో ళనకు గురవుతున్నారు.

దాడిలో గాయపడ్డ చిన్నారి, వృద్ధురాలు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని గాయపడిన వృద్ధుడిని పరామర్శిస్తున్న కమిషనర్ పరామర్శించారు.

50 మంది పై పిచ్చికుక్క దాడి

స్థానిక 40,41,42 డివిజన్‌లో ఆదివారం 50 మందిపై పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. ఈ దాడిలో 50 మంది గాయ పడ్డారు. ఒకే రోజు పిచ్చికుక్క దాడిలో 50 మంది గాయపడ్డారనే వార్త నగరంలో వైరల్ అయింది. పిచ్చికుక్క దాడిలో గాయపడి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని డిసిహెచ్‌ఎస్ నాయక్, నగర కమిషనర్ అరుణ పరామర్శించారు.

వీధి కుక్కలను కట్టడి చేస్తాం..

వీధి కుక్కలను కట్టడి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామని నగర కమిషనర్ అరుణ తెలిపారు. పిచ్చి కుక్క దాడిలో గాయపడి చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ వీధి కుక్కలను పట్టుకొని కుక్కల సంతతి పెరగకుండా ఆపరేషన్ చేసి తిరిగి యథాస్థానంలో వదిలేస్తున్నట్లు తెలిపారు. 40, 41, 42 డివిజన్‌లో ప్రజలను గాయపరిచిన పిచ్చికుక్కను పట్టుకునేందుకు పారిశుద్ధ్య కార్మికులతో ప్రత్యేక టీం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కుక్క దాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ వైద్యాధికారులను కోరారు. యుద్ధ ప్రాతిపదికన నగరంలో ఏఏ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద అధికంగా ఉందో ఆ ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టి మంగాసముద్రం వద్ద ఏర్పాటు చేసిన కుక్కల షెడ్డుకు తరలిస్తామన్నారు.

నియంత జగన్‌ను గద్దె దింపడమే లక్ష్యం



ప్రజాశక్తి- తిరుపతి (మంగళం) : రాజశేఖర్‌రెడ్డి బిడ్డ తెలంగాణలో ఓ నియంతను గద్దె దించడం జరిగిందని, ఏపీలో ఉన్న మరో నియంత జగన్ అన్నను గద్దె దింపడం కోసం, ప్రత్యేక హోదా సాధన కోసం వైఎస్‌ఆర్ బిడ్డ కాంగ్రెస్ పార్టీలో చేరిందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి స్పష్టం చేశారు. ఆమె ఆదివారం చిత్తూరు జిల్లా నగరి బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక హోదా పదేళ్ళు కావాలన్న చంద్రబాబు నాయుడు, తాము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా సాధిస్తామని జగనన్న ప్రత్యక్షంగా ఒకరు, పరోక్షంగా మరొకరు రాష్ట్రంలో ఒక్క సీటు కూడా లేని బిజెపితో ట్రైయాంగిల్ లవ్‌లో వున్నాయని ఎద్దేవా చేశారు. జగనన్న నవరత్నాల పేరుతో ప్రజలకు మోసం చేశారాని, హోదాసాధన కోసం ఒక్క పోరాటం చేయలేదన్నారు. చంద్రబాబు నాయుడు రాజధాని ఆమరావతి అని సింగపూర్ చూపి గ్రాఫిక్స్‌లో చూపారని, జగన్ మూడు రాజధానులని ఒక్క రాజధాని కట్టారా అని ప్రశ్నించారు. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, మన బిడ్డల బ్రతుకులు బాగు పడుతాయన్నారు. హోదా సాధనలో వైసిపి,టిడిపిలు నోరు మెదపడం లేదన్నారు. రాజన్న పాలనలో రైతాంగం పండగని, జలయజ్ఞం రాజన కల అని అన్నారు. చివరికి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పోతూ మరణించారని గుర్తు చేశారు. అదే జగన్ పాలనలో రైతులకు గిట్టుబాటు ధరలేదని, పరిహారం అందడం లేదని, స్థిరీకరణ నిధి లేదన్నారు. అంతేకాకుండా ఫీజు రీయంబర్స్‌మెంట్ లేక నిరుపేద విద్యార్థులు విద్య దూరమైయ్యారని, జాబ్ క్యాలెండర్ లేదని, 30 వేల పోస్టులు వున్నా, మెగా డీఎస్సీ కన్నా దగా డీఎస్సీతో అదీ ఎన్నికల ముందు వెసారని ఆరోపించారు. గత 5 యేళ్లుగా ప్రజల ముందుకు, కనీసం ఎమ్మెల్యేలకు కనిపించని సీఎం ఎన్నికలు వస్తున్నాయని సిద్ధం అంటూ మళ్ళీ ప్రజలను మోసం చేసేందుకే వస్తున్నారని విమర్శించారు. ఇలాంటి దగా ముఖ్యమంత్రి అవసరమా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించారా..? హోదా సాధించారా..? బిడ్డల బాగు కోసం ప్రాజెక్టు సాధించారా..? అవేవీ చేయకుండా మళ్లీ ఎన్నికల ముందు మూటలతో వస్తున్నారని అన్నారు. మూటల డబ్బు మీదే, డబ్బు తీసుకుని మేలు చేసే వారికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. జగనన్న మద్యం బ్రాండ్లతో ప్రత్యేక హోదా, రాజధాని సాధించారన్నారు. రాహుల్ గాంధీ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం హోదాపైనే అన్నారు. హోదా కోసం, మీ బిడ్డలు బాగు కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, రాజన్న రాజ్యం సాధించాలని విజ్ఞప్తి చేశారు.

బహిరంగ సభ ప్రారంభంలో నగరి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ 'ఎల్లార్కుం వణక్కం, నాన్ యార్ తెరిమిల్లా..? రాజశేఖరరెడ్డి పొన్నూ' అంటూ తమిళభాషలో ప్రారంభించి ఆకట్టుకున్నారు. రాజన్న బిడ్డపై సోషల్ మీడియాలో ఎకిలిగా మాట్లాడుతుంటే, పోస్టులు పెడుతుంటే అన్న జగన్ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. మీరా రాజన్న రాజ్యం సాధించేదని ప్రశ్నించారు. నగరి ఎమ్మెల్యే, మంత్రి రోజా నగిరికి ఏమీ చేయలేదని, ఆమె భర్త, అన్నదమ్ములు మంత్రులుగా చెలామణీ అవుతూ మైనింగ్, శాండ్ దోచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇది చాలదన్నట్టు లేఅవుట్లు వేసే వారి నుంచి ప్లాట్లు లేదా గిఫ్టు ఇవ్వాలని, లేదంటే కన్ను పడిందంటే ప్లాట్లు మాయమైపోతాయన్నారు. ఒక మహిళగా అంగగన్వాడీ మహిళల సమస్యలు పరిష్కారం చేయడంలో చొరవ చూపకపోవడం విడ్డూరంగా వుందన్నారు. అలాగే పవర్ లూమ్ కార్మికులకు విద్యుత్ రాయితీ ఇప్పించి ఆదుకోలేదని గుర్తు చేశారు. తాను తెలంగాణలో పార్టీని మూసేసి ఏపీలో ఎదో సాధించాలని వచ్చారంటూ విమర్శించడం విడ్డూరంగా వుందన్నారు. తెలుగు దేశం పార్టీలో ఉన్నపుడు రాజశేఖరరెడ్డిని గుడ్డలూడదీసి కొడతామన్న మాటల్ని వైఎస్సార్ అభిమానులు మరిచిపోలేదని గుర్తు చేశారు. నోరు జారడం మానుకోవాలని మంత్రి రోజాకు హితవు పలికారు. కాగా నగరి ఓంశక్తి ఆలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సభలో మాజీ ఎంపీపీ రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు ఆమె కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శులు బాబు, చిరంజీవి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఢిల్లీ, కార్యదర్శి దేశయ్య,వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, అల్లాబక్ష్, కుమార్, నటరాజ మొదలియార్, సుధాకర్ బాబు పాల్గొన్నారు.

'పరీక్ష'ల కాలం

- మార్చి 1న ఇంటర్ పరీక్షలు
- 18 నుంచి పదో తరగతి పరీక్షలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

పరీక్షల కాలం మొదలైంది. పది, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వీటికి విద్యార్థులను సిద్ధం చేసే దిశగా అధికారులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లాలలో పది, ఇంటర్ పరీక్షల్లో ముందంజలో నిలిచే దిశగా కసరత్తు ప్రారంభించారు. జిల్లాలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. మార్చి 1 నుంచి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ముందుగా నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షల మొక్కుబడిగా జరుగుతాయనే విమర్శలు ఉన్నాయి. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అన్ని మండలాల్లోని పరీక్ష కేంద్రాల్లో గంట ముందు విద్యార్థులను అనుమతిస్తారు. పరీక్ష సమయం ప్రారంభం కాగానే బోర్డు నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్ ప్రాక్టికల్స్ రెండు విడతల్లో నిర్వహిస్తారు.

11 నుంచి ప్రాక్టికల్ పరీక్షలు...

మొదటి విడత ఈనెల 11వ తేదీ నుంచి 15 వరకు, రెండో విడత 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉంటాయన్నారు. మార్చి 1వ తేదీ నుంచి థియరీ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. పదవ తరగతి పరీక్షలు 18 నుంచి ప్రారంభం అవుతాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు సర్వసిద్ధం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరీక్షలు ముందుగానే ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలలో మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా జరుగుతాయి. మార్చి 1వ తేదీ నుంచి థియరీ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. పది పరీక్షలకు ఉమ్మడి జిల్లాలలో పది పరీక్షలకు కారయంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈనెల 18 నుంచి ప్రారంభం ముండగా, అందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉండగా, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యంత్రాంగం ప్రత్యేకదృష్టి పెట్టింది. కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నది. ఉదయం 9 30గంటల నుంచి 12.45 గంటల వరకు పరీక్షలు జరగనుండగా, నిమిషం అలస్యమైనా అనుమతి ఇవ్వారు.

162 కేంద్రాలు ఏర్పాటు...

పదవ తరగతి పరీక్ష నిర్వహించడానికి జిల్లాలో 162 కేంద్రాలు ఏర్పాటు చేశారు 30,921 మంది పరీక్షలు రాయనున్నారు దీనికోసం 6 ఫ్లయింగ్ స్క్వాట్లను ఏర్పాటు చేశారు సమస్యాత్మక కేంద్రాలతో పాటు సెట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఓపెన్ పరీక్షల నిర్వహణ మార్చి ఒకటి నుంచి 19వ తేదీ వరకు జరుగుతుంది. పరీక్ష కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు... పదో తరగతి పరీక్షలతో పాటు ఇంటర్ పరీక్షల్లో కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా తాగునీరు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీంతోపాటు ఎండలకు విద్యార్థులు అలసిపోకుండా ఉండేందుకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వీటితోపాటు బిపి, షుగర్ మందులు అందుబాటులో ఉంచాలని వైద్యులను సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద వైద్యులు అందుబాటులో ఉండేటట్టు చూడాలని సూచించారు. 144 సెక్షన్ అమలులో ఉండడంతో ఈపరీక్షలు ఎలాంటి ఆటంకాలు కలవకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూనుకుంటుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందిస్తాం..

- దేవరాజు, జిల్లా విద్యాశాఖ అధికారి

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజు తెలిపారు. మూడు రోజుల క్రితం జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన దేవరాజులును 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పుల ఫలితంగా ప్రభుత్వ ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలల రూపురేఖల్లో మార్పులు వచ్చాయని 'నాడు- నేడు'తో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడల నిర్మాణం, అదనపు తరగతి గదులు, పాఠశాలలకు రంగులు వేయడం వల్ల కార్పొరేట్ పాఠశాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా నేడు ప్రభుత్వ పాఠశాలలు ఆకర్షణీయంగా తయారయ్యాయన్నారు. పలు ప్రశ్నలకు వారు సమాధానం ఇచ్చారు.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగాయా?

సమాధానం: విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా అడ్మిషన్ల సంఖ్య పెరుగుతోంది. ప్రాథమిక పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య బాగా పెరిగింది.

ప్రశ్న: పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

సమాధానం: పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకోసం ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గత ఏడాది కంటే ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నాం.

ఇంటర్వ్యూ

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాల విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు....?

సమాధానం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయ సంఘాలు, డివైఈవోలు, ఎంఈఓ ల సహకారం ఎంతో అవసరం. అందరి సహకారం తీసుకొని విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నాం.

ప్రశ్న: మధ్యాహ్న భోజనం అమలు తీరు ఎలా ఉంది?

సమాధానం: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేలా జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలి. మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో జీతాలు బిల్లులు అందేలా చూస్తాం.

ప్రశ్న: జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు విద్యాశాఖలో ఎలాంటి మార్పులు ఉండాలని కోరుకుంటున్నారు?

సమాధానం: రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో తీసుకొచ్చిన మార్పులతో విద్యా ప్రమాణాలు బాగా పెరిగా యి. ఉపాధ్యాయుల శిక్షణ వేసవి సెలవుల్లోనే నిర్వహిం చేలా ఉపాధ్యాయ సంఘాల తో చర్చిస్తాం. నేడు విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ సహకారం తో విద్యార్థులు చక్కటి విద్య ను అభ్యసించి అత్యుత్తమ పౌరులుగా తయారు కావా లని ఆశిస్తున్నా.

దేవరాజు, జిల్లా విద్యాశాఖాధికారి

అనుచిత వ్యాఖ్యపై టిడిపి నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి -శాంతిపురం : వైసిపికి నాయకులు, కార్యకర్తలు కొందరు టిడిపి నాయకులపై కొన్ని రోజులుగా అసభ్యకరంగా మాట్లాడి రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పెడుతున్న వీడియోలపై టిడిపి నాయకులు రాళ్లబూదుగూరు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేసి ఇలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని టిడిపి నేతలు లిఖితపూర్వకంగా ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన ముఖ్య నేతలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లిలో గంగమ్మ జాతర సందర్భంగా డిసిసి బ్యాంక్ ఛైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, ఎంపీపీ ఎం రెడ్డప్ప ఆహ్వానం మేరకు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం మండలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి వారితో పాటు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, వాసు, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి కుటుంబ సభ్యులు కలసి అగస్తి జూనియర్ కాలేజ్ లో విందు భోజనం చేశారు.

టిడిపి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి -బంగారుపాళెం: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ మండలంలోని చీకూరు పల్లిలో ఎన్నికల ప్రచారం ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి మహిళలకు నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసే విధంగా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి, జనసేన మండల అధ్యక్షులు కోడి చంద్రయ్య, నాయకులు ధరణి, రాధిక, రమేష్ పాల్గొన్నారు.

'టీడీపీ గెలుపే ధ్యేయం'

ప్రజాశక్తి-గూడూరు రూరల్: టీడీపీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఏపీ వారియర్స్ నియోజకవర్గ టీం సభ్యులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత విపత్కర పరిస్థితులను సరిచేయాలంటే చంద్రబాబు సీఎం కావాల్సి ఉందన్నారు. టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా అధికారం చేపడితే 20లక్షల ఉద్యోగాలు రూపకల్పనకు సిద్ధం చేస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు లీలావతి, శ్రావణి, ప్రణీత్‌యాదవ్, సునీల్, సందీప్, కళ్యాణ్‌కృష్ణ, వెంకటసాయి పాల్గొన్నారు.

దయాకర్ రెడ్డికి నివాళి

ప్రజాశక్తి-కోట: మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాలెంకు చెందిన చెందిన మాజీ సహకార సంఘం ఛైర్మన్, మాజీ సర్పంచ్, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పెనుబోలు దయాకర్‌రెడ్డి మృతి చెందారు. వైసీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు రాంకుమార్‌రెడ్డి ఆదివారం దయాకర్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. భక్తవత్సల రెడ్డి, షనీల్‌కుమార్ రెడ్డి, నాగూర్‌రెడ్డి, విజయసారధి రెడ్డి, హరిచంద్రా రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

'ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే'

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): వైసీపీ పాలనలో చంద్రగిరి భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయిందని, నియోజకవర్గంలోని అన్ని వ్యవస్థలు ప్రమాదంలో ఉన్నాయని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన తిరుపతి రూరల్ మండలం, లింగేశ్వర నగర్ పంచాయితీలో పర్యటించారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందేనని పులివర్తి నాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలి: మహేష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పవన్‌కళ్యాణ్ ఆశయాలను నెరవేర్చాలంటే నగరి నియోజకవర్గ టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మెరుపుల మహేష్ పిలుపునిచ్చారు. ఆదివారం పుత్తూరులో కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాబో ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రమేష్‌బాబు, కృష్ణయ్య, జగదీశ్వర్‌రాజు, స్వామినాథన్, ఉపేంద్ర, వెంకటముని, దేవా, శివలింగం, మునిశేఖర్‌యాదవ్, గజేంద్ర పాల్గొన్నారు.

చిన్నారుల కోసం మెడికల్ క్యాంపులు : పులివర్తి

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పులివర్తి సుధారెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారులకు పులివర్తి త్రిష్యరెడ్డి వైద్య సేవలు అందించారు.

సాగర్ ఆక్వాఫీడ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కోట: మండలంలోని దొరువుకట్ట గ్రామానికి చెందిన దువ్వూరు రమణారెడ్డి, తనయులు సాయి కృష్ణారెడ్డి, దువ్వూరు సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోట గవర్నమెంట్ హాస్పిటల్‌కి వెళ్ళే దారి సమీపంలో కోట మెయిన్ రోడ్డులో నూతనంగా సాగర్ ఆక్వా ఫీడ్స్, కెమికల్స్, ట్రేడర్స్‌ను నూతనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి సీనియర్ నాయకులు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి హాజరైయ్యారు. కార్యక్రమంలో నాయకులు ధనంజయరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, దశరథరామిరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, నాగూర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని 17వ వార్డులోని వైసీపీకి చెందిన పుణ్యకోటి, సుబ్రహ్మణ్యం, గోవర్ధన్, చెంగల్రాయుడు, సుమన్, భరత్, గురప్ప, వాసు, మునిశేఖర్, దొరస్వామిలు టీడీపీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ సమక్షంలో పార్టీలో చేరారు. ఆయన పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు చినబాబు, జీవరత్నానాయుడు, ఎన్ఎన్ ధనపాల్, ఆనంద్, గుర్రప్ప పాల్గొన్నారు. అనంతరం గాలి భానుప్రకాష్ 20వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మెగా డీఎస్సీ పేరిట వైసీపీ దగా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మెగా డీఎస్సీ పేరిట వైసీపీ సర్కార్ యువతను నిలువునా మోసం చేసిందని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో 25వేల నుంచి 30వేలు వరకూ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6100 పోస్టులే భర్తీ చేస్తామని చెప్పడం దారుణమన్నారు. ఎన్నికల వేళ మరోసారి నిరుద్యోగులను మోసం చేయడానికే ఈ నోటిఫికేషన్ డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా నిరుద్యోగులపై జగన్ సర్కార్‌కు ప్రేమ ఉంటే ఖాళీగా ఉన్న 30వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు టౌన్: మండలంలోని సంతదాసుపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో 30కుటుంబాలు వైసీపీ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గురవయ్య, శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోవర్ధన్, సర్పంచ్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం'

ప్రజాశక్తి-నారాయణవనం: చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం అని టీడీపీ తిరుపతి పార్లమెంటు ఇన్‌ఛార్జ్ గొల్ల నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం నారాయణవనంలో టీడీపీ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని మండల కార్యదర్శి గిరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి నరసింహయాదవ్‌తో పాటు టీడీపీ సత్యవేడు ఇన్‌ఛార్జ్ హెలెన్ పాల్గొన్నారు. టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సమిష్టి కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌సీవీ నాయుడు, హేమలత, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

'వైసీపీకి అండగా నిలబడదాం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వన్నెకుల క్షత్రియులకు అన్ని రంగాల్లో సమ ప్రాధాన్యత కల్పించిన వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలబడాలని ఆ సామాజికవర్గ నేత, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి సీఎం జగన్ రుణం తీర్చుకోవాలని సూచించారు. స్థానిక శివం కళ్యాణ మండపంలో ఆదివారం వన్నెకుల క్షత్రియ జైత్రయాత్ర మహాసభ జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీలు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, భరత్, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. వన్నెకుల క్షత్రియులకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల్లో అత్యధిక అవకాశం కల్పించిన ఏకైక పార్టీ వైసీపీ అని వెంకటరమణ తెలిపారు. రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడంలో, పలువురికి నామినేటెడ్ పదవులు ఇప్పించడంలో దానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చూపిన చొరవ మరువ లేనిదని కొనియాడారు.

యువతకు జీవనోపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి - కార్వేటినగరం: యువతీ, యువకులకు జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొల్లాగుంట చెక్‌పోస్టు వద్ద వైసిపి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ యువతకు జీవనోపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగులు రాయితీపై రుణసౌకర్యాలు కల్పించి వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తారన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం రిబ్బన్ కట్‌చేసి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపిశెట్టిపల్లి సర్పంచ్ మురగయ్య మంత్రికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లత బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాజ్, నరేష్, ఉప సర్పంచ్ మోహన్,

దుకాణాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

మాజీ సర్పంచ్ మునికృష్ణ, మణి, దేశయ్య, శోభన్‌బాబు, వెంకటేష్, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం చెన్నయ్ శంకర్ నేత్రాలయ, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వివిధ గ్రామాలలో కంటి చూపు సమస్యతో బాధపడుతున్న 75 మంది హాజరయ్యారు. కంటి పరీక్ష నిమిత్తం ఆపరేషన్‌కు 45 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపికయ్యారు. వారికి ప్రఖ్యాతి గాంచిన చెన్నై శంకర నేత్రాలయ హాస్పిటల్‌లో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. వీరికి ఉచితంగా రాను పోను ప్రయాణం, భోజనం, వసతి, మందులు అందిస్తారు. శస్త్ర చికిత్సలకు ఎంపికైన వారికి, వారి సహాయకులకు మధ్యాహ్న భోజనం, తాగునీరు ఏర్పాటు చేశారు. ఈ

ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న కంటి వైద్య నిపుణులు

కార్యక్రమంలో శంకర నేత్రాలయ డాక్టరు మురళి కృష్ణ, డాక్టరు శ్రీనివాసులు, చంద్ర, చిన్నప్ప పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి: డిఎం

ప్రజాశక్తి -పుంగనూరు: పుంగనూరు ఆర్టీసీ డిపోలో ఉన్న కార్మికులందరూ ఆరోగ్య సూత్రాలు తప్పని సరిగా పాటించాలని డిపో మేనేజర్ సుధాకరయ్య అన్నారు. పుంగనూరు డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ

ఆర్‌టిసి డిపో కార్మికులకు వైద్య పరీక్షలు అందిస్తున్న వైద్యులు

ఆరోగ్యంగా ఉండటానికి ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పుంగనూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ శరణ్ కుమార్, ఉద్యోగులు, గ్యారేజ్ ఇన్‌ఛార్జి, ట్రాఫిక్ సెక్షన్ సూపరువైజర్లు, సిబ్బంది, ఎస్ కరీముల్లా , సి ఆర్ చంద్రప్ప, గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

'తెలుగు యువత' కు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

ప్రజాశక్తి -శాంతిపురం: రాళ్లబూదుగూరు టిడిపి కార్యాలయంలో ఆదివారం బెంగళూరు నుండి విచ్చేసిన టిడిపి ఫోరం సభ్యుల ద్వారా రాళ్లబూదుగూరు యూనిట్‌కు సంబంధించిన రాళ్లబూదుగూరు, కోనేరుకుప్పం పంచాయతీల లోని టిడిపి తెలుగు యువతకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయటం ద్వారానే సాధ్యపడుతుందన్నారు. తెలుగు యువత ప్రతి ఒక్కరూ ప్రజలల్లోకి వెళ్లి చంద్రబాబు మంచి ఆలోచన విధానం, ప్రజలకు అందే పథకాలు, ప్రయోజనాల గురించి తెలిపి కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించు కోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ మని, రాజేంద్ర, వాజిత్,

ఇంటి గ్రేటెడ్ శిక్షణలో పాల్గొన్న టిడిపి తెలుగు యువత

సురేష్, మనోహర్, దిలీప్, సాగర్, రాళ్ళబూదుగూరు, కోనేరుకుప్పం పంచాయతీ, టిడిపి తెలుగు యువత, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ:

ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఘంటసాల సర్కిల్లోని ఆదివారం జరిగిన కార్యక్రమానికి ప్రముఖ సినిమా ప్రొడ్యూసర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా, ఏ.ఈశ్వర ప్రకాష్ గౌరవ అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఫిలిమ్స్ సొసైటీ సభ్యులు ఘంటసాల శ్లోకాలను, పాటలను ఆలపించి, అతిథులు ఘంటసాలకి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఘంటసాల లేని లోటు సినీ ప్రపంచానికి తీరనిదని, ప్రతి సంవత్సరం ఘంటసాల వర్ధంతిని పురస్కరించుకుని తిరుపతి ఫిలిం సొసైటీ వారోత్సవాలు నిర్వహించడం తిరుపతికి గర్వకారణమని, ఎంతమంది గాయకులు వచ్చిన ఆయనలేని లోటు తీర్చలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఫిలిమ్స్ సొసైటీ అధ్యక్షులు వై.యస్ బాబు, ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి ప్రసాదరావు, బుచ్చిబాబు, జెసి శంకర్ మేరీ జాయి, శాంత వాణి, అనసూయ, సుబ్రహ్మణ్యం , గాయకులు సోము ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ

రాష్ట్ర స్థాయి 'అప్స' సమావేశం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలోని రినెస్ట్ హోటల్‌లో అప్స(ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్‌అసోసియేషన్)రాష్ట్రమహాసభ ఆదివారం జరిగింది. ఈ సభకు రాష్ట్ర, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారని రాష్ట్ర అధ్యక్షులు సుబ్రమణ్యంరాజు తెలిపారు. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర, కౌన్సిల్, జోన్, జిల్లా స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలల వివిధ సమస్యలపై చర్చించామన్నారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌బాబు, లోకేష్, రవిచంద్రరెడ్డి, రాజారెడ్డి, రవి, రాజేష్, రాజు, గంగయ్య, హేమకుమార్, మురళి మోహన్, చంద్రశేఖర్, విజయ్, రామకృష్ణ, మాధవి, తేజస్వి, గౌతమీ 250మంది అప్స సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధి.చి పోస్టర్లు ఆదివారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్క ర్‌రెడ్డి ఆవిష్కరించారు. కుటుంబ సమేతంగా వి చ్చేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేకి ఆల య ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఈవో జయకుమా ర్, ఆలయ ప్రధాన అర్చకులు ప్రసన్నశర్మలు ఆ హ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు సంబంధించి భక్తు లకు కావాలసిన ఏర్పాట్లు, భద్రత పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

రైతు బజారులో 'సిల్వర్ జూబ్లీ'

ప్రజాశక్తి-గూడూరు టౌన్:

పట్టణంలోని రైతు బ జారు అసోసియేషన్ 25వసంతాలు పూర్తి చేసు కున్న సందర్భంగా సభ్యులు సిల్వర్ జూబ్లీ వేడుక లు నిర్వహించారు. కార్యక్రమానికి జోగి శివకు మార్ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీనివాసు లు ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు భోజనాలు పం పిణీ చేశారు. కార్యక్రమంలో సుధాకర్, మణి, రా జగోపాల్, రమణయ్య, సుందరయ్య, స్వరాజ్ బా బు, ప్రమీల, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన త్యాగరాజ స్వామి సంస్మరణ ఉత్సవాలు

ప్రజాశక్తి- ఎస్‌వియు క్యాంపస్

మూడు రోజులగా రాగరసజ్ఞ, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం యొక్క సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి సంస్మరణ మహోత్సవములు ఆదివారం ముగిశాయి. త్యాగరాజ స్వామి సంగీత కీర్తనలను ఈ ఉత్సవములు ద్వారా వివిధ కళాకారుల ద్వారా, సంగీత శాస్త్రజ్ఞుల ద్వారా అత్యంత వైభవంగా విశ్వవిద్యాలయం యొక్క ఇండోర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేశంలోని సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు, కళాకారులు విచ్చేసి సంగీత శాస్త్ర పాఠవాన్ని ప్రదర్శించారు.

ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ , రాష్ట్ర టిడిపి కార్యవర్గ కార్యదర్శి బిమనేని చిట్టిబాబు నాయుడుని తన నివాసంలో వెదురుకుప్పం మండల నాయకులు కలిశారు. ఆదివారం పెనుమూరు మండలం గొడుగుమానుపల్లెలో వెదురుకుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి మోహన్ మురళి, వెదురుకుప్పం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, నియోజకవర్గ టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు గంగయ్య రాయల్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బియ్యం రవి, మండల టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు వరప్రసాద్, తదితరు లు మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ కార్యక్రమంలో చిట్టి బాబు నాయుడు కి తిరుపతి అబ్జర్వర్ గా నియమితులైన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన టిడిపి నాయకులు

హమాలీల ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: సోమవారం నిర్వహించనున్న హమాలీల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజ పేర్కొన్నారు. మండలంలోని హమాలీల సంఘం అధ్యక్షులు దేవరాజులు ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది హమాలీ ముఠా జట్టు కలసి వివిధ పేరు తో షాపుల్లో, గోదాంలో, బజారులో, లోడింగ్ , అన్‌లోడింగ్ పనులు చేస్తున్నారని కుటుంబ పోషణకు సరిపోయే ఆదాయం రాకపోగా చాలీచాలని జీవనం గడుపుతున్నారని అలాంటి హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు గాని, రాయితీలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు కావలసిన నిత్యావసర సరుకులు మొదలు కొని ఏ వస్తువులు ప్రజలకు అందుబాటులోకి రావడానికి హమాలీ కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని రాష్ట్రాల్లో హమాలీ హెడ్ లోడ్ చట్టాన్ని అమలు చేస్తోందని ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా మన రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరారు. హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట నేడు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రామమూర్తి, బంగారుపాళ్యం హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు ప్రభాకర్ రఘు, లోకేష్ , రవి, కృష్ణయ్య , మురళి, అభిలాష్, ప్రభు, పిచ్చండి, హనుమంతు పాల్గొన్నారు.

నాగార్జున రెడ్డి కుటుంబానికి పరామర్శ


నాగార్జున రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నారాయణస్వామి

ప్రజాశక్తి- వెదురు కుప్పం: మండలంలోని తిరుమలయ్య పల్లె పంచాయతీ పెద్దబయలు గ్రామానికి చెందిన నాగార్జున రెడ్డి కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి పరామర్శించారు. ఇటీవల నాగార్జున రెడ్డి భార్య బుజ్జమ్మ, అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం కర్మ క్రియలు నిర్వహిం చారు. విషయం తెలుసు కున్న డిప్యూటీ సీఎం గ్రామంలో పర్యటించి నాగార్జున రెడ్డి భార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైసిపి నాయకులు ఉన్నారు.

మహేష్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి- ఎస్‌వియూ క్యాంపస్

మహేష్ యానగంటికి డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగిందని ప్రొఫెసర్ డాక్టర్ పంకజా కుమార్ శనివారం తెలిపారు. ఎన్.ఓ.ఓ కెమిస్ట్రీ ఆఫ్ మెటల్ ఆక్సిజన్, మెటల్, నైట్రోజీ, అడ్డక్ట్స్‌పై పరిశోధన చేయడం జరిగిందని వివరించారు. ఈ విద్యార్థి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతి నందు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌డీ అందుకున్న మహేష్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థి వ్యవసాయం కుటుంబంలో పుట్టి కష్టపడే డాక్టర్ చదువుకోవడం జరిగిందన్నారు.

క్రైం న్యూస్

సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి -సోమల

సోమల మండలం తమ్మి నాయుని పల్లి పంచా యతీ పేగల వారిపల్లి అటవీ ప్రాంతం లో సోమల ఎస్ఐ వెంకట నరసింహు లు సిబ్బంది తో కలిసి ముంద స్తు సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో గాలిం చగా నాటు సారా తయారీ కి సిద్ధంగా ఉన్న డ్రమ్ములు ఇతర సామగ్రిని గుర్తించి వాటిని ధ్వంసం చేసి సారా తయారీకి ఉపయోగించే 400 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. అక్కడే తయారుచేసి సిద్ధంగా ఉన్న 25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సారా ఊటను ధ్వంసం చేస్తున్న పోలీసులు


కాంగ్రెస్‌లో చేరుతున్న వైసిపి నాయకుడు ఆవుల గోపి

వైసిపి సీనియర్ నాయకుడు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి -శాంతిపురం: కుప్పం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, శాంతిపురం మండలం గుంజార్లపల్లికి చెందిన ఆవుల గోపి ఆదివారం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమానిగా గతంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. అనంతర పరిణామాలతో వైయస్ జగన్‌తో ఉన్న సాన్నిహిత్యంతో వైసిపిలో కొనసాగారు. ప్రస్తుతం వైయస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరి వారి నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

14న రాజశేఖర్‌రెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-గంగాధర్ నెల్లూరు: మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ ఈనెల 14వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు విగ్రహ నిర్మాణ కర్త, వైస్ ఎంపీపీ హరిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని గంగాధర నెల్లూరు ఎంపీడీవో కార్యాలయానికి ముందుగా నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉపాధ్యక్షులు, చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎంసీ విజయానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, గంగాధర నెల్లూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల వైసిపి కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, వైసిపి అభిమానులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలి: టిడిపి

ప్రజాశక్తి - రామకుప్పం: రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికలకు టిడిపి శ్రేణులు సంసిద్ధంగా ఉండాలని టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి మునస్వామి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బందార్లపల్లి పంచాయతీలో గ్రామ వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నేతలు ,కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించి గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలన్నారు. బూత్ కన్వీనర్లు, పంచాయతీ అధ్యక్షులు, యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు సమన్వయంతో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ ఫిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మండలంలో అత్యధిక మెజార్టీ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి నరసింహులు ,మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, నేతలు గంట్లప్ప గౌడు, రామకృష్ణప్ప, నందా రెడ్డి ,శ్రీనాథ్ రెడ్డి, కోదండ రెడ్డి, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

'వైసీపీ ఎమ్మెల్యేగా భరత్‌ను ఆదరించండి'

ప్రజాశక్తి - రామకుప్పం

కుప్పం నియోజకవర్గానికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ భరత్ ను ఆశీర్వదించాలని ఆయన సతీమణి దుర్గ కోరారు. ఆదివారం రామకుప్పం, విజలపురం గ్రామపంచాయతీలో పర్యటించారు. వైసిపి ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి పథకాలు అందుతోందన్నారు. గ్రామాల్లో ప్రతి సమస్యను భరత్ ముందుండి పరిష్కార చర్యలు చేపడుతున్నారన్నారు. ఇల్లు లేని వారికి స్థలాలు మంజూరు చేసి గృహాలు మంజూరు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా ఒక ఛాన్స్ ఇస్తే అభివృద్ధి మరింత చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లలితమ్మ, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ మురళి, ఎంపిటిసి తజ్జు, నేతలు బోర్వెల్ చెంగారెడ్డి, అప్పి ,నారాయణస్వామి, సిద్ధప్ప, యశ్వంత్ రెడ్డి, అబ్దుల్ ,శంకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX[TH] ADDL. DISTRICT JUDGE OF CHITTOOR
M.V.O.P.No. 175 of 2021

Between
A.Somasekara Reddy ...Petitioner
And
Balakrishna and others ...Respondents

NOTICE TO 1[ST] RESPONDENT

To
R1
Balakrishna, S/o P.Anandachari,
Nayakanneri Kothuru@
Ramanadhapuram Village
H/o Boyachinnagari Palle,
V.Kota Mandal,Chittoor District

Please take notice that the above matter is posted to 04-03-2024 for your appearance before the above said Hon'ble Court. Therefore please be present on **04-03-2024 at 10.30 A.M** before the said Hon'ble Court,either in person or through an Advocate and file your objections if any, Failing which the matter will be decided Ex-parte.

(BY ORDER OF THE COURT)

Sd/- K.BALA KUMAR
Advocate for Petitoner

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : : CHITTOOR
I.A. No.10 of 2023
O.S. No. 87 of 2012

Minor B.Nikhil and another rep. by their mother Smt.B.Manjula ...Petitioners/Plaintiffs
Vs
Belam Govinda Naidu and others ...Respondents/Defendants

NOTICE TO THE RESPONDENT No.10

U. Poojitha Chowdary
C/o B. Chandrasekhar Naidu,
aged 23 years, Hindu, Employee,
resident of Lakshmaiahvooru Village,
Vavilthota Post, Puthalapattu Mandal,
Chittoor Dist., A.P.

Take notice that the above I.A. is posted to 21-02-2024 for your appearance before the Hon'ble Prl. Senior Civil Judge, Chittoor. Please appear before the above court on **21-02-2024 at 10.30 a.m**. either in person or through your advocate to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.

Sd/- K.P.KUMARA SWAMY
Advocate for Petitioners/Plaintiffs